ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
మంగళవారం 27 మార్చి 2018

ఆంధ్రజ్యోతి Tue, 27 March 2018
epaper.andhrajyothy.com//c/27370870

# నేడు క్రీడా, కళాశాల దినోత్సవం

## హాజరుకానున్న ఒలింపిక్ పతక విజేత కరణం మల్లేశ్వరి

**జేఎన్టీయూకే, మార్చి 26:** జేఎన్టీయూకేలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యూసీఈకే) క్రీడా, కళాశాల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే క్రీడా దినోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్, ప్రత్యేక అతిథిగా ఒలింపిక్ పతక విజేత కరణం మల్లేశ్వరి హాజరవుతారు. అలాగే గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ డాక్టర్ వీవీ సుబ్బారావు, జేఎన్టీయూకే స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ అబ్బయ్య పాల్గొంటున్నారని ప్రసాదరాజు తెలిపారు. అలాగే సాయంత్రం 5 గంటలకు జరిగే కళాశాల దినోత్సవానికి ముఖ్య అతిథిగా రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం, గౌరవ అతిథిగా వర్సిటీ ఓఎస్డీ ప్రొఫెసర్ కేవీ రమణ హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమాలను వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ బాలకృష్ణ, ప్రొఫెసర్ ఏఎం ప్రసాద్ పర్యవేక్షిస్తారని, వర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ జి. శ్యామ్‌కుమార్, డాక్టర్ కృష్ణమోహన్ సమన్వయకర్తలుగా వ్యవహరించనున్నారని చెప్పారు.